# తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావ సభ విజయవంతం


**- కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి**



**మహేశ్వరం, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మేడ్చల్ వేదికగా తెలంగాణ రాజకీయ యవనికపై నూతన శకాన్ని ఆరంభించిన తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ఆవిర్భావ సభ అద్భుత విజయాన్ని సాధించింది. ఈ సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి భారీ ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల ఉత్సాహం, క్రమశిక్షణే ఈ సభను చారిత్రాత్మక విజయంగా నిలబెట్టిందని ఆయన పేర్కొన్నారు. పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన' అని పేరు పెట్టడం ద్వారా ప్రజల్లో ఉన్న వెలితి తొలిగిపోయిందని, ఈ పేరుతో ప్రజల ప్రాంతీయ పార్టీతో ఉన్న పేగు బంధం మరింత బలపడిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి ఈ పేరును ఖరారు చేసిన కవిత నిర్ణయం అత్యంత అభినందనీయం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.సభ వేదికగా కవిత ప్రకటించిన 'పాంచజన్యం' -- విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, వ్యవసాయం/అభివృద్ధి -- పథకాలు రాష్ట్ర భవిష్యత్తుకు భరోసానిచ్చాయని, సామాన్యుడి కష్టాలను తీర్చే మార్గదర్శకంగా నిలుస్తాయని పాండురంగా రెడ్డి అన్నారు. ఉద్యమకారుల ఉనికిని ప్రశ్నార్థకం చేయాలని చూస్తున్న శక్తుల కుట్రలను ఛేధించి వారికి గౌరవం కల్పిస్తామని కవితక్క ఇచ్చిన హామీ కొత్త ఉత్తేజాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు.ఆవిర్భావ సభలో కవిత ప్రసంగం కేవలం రాజకీయ ఉపన్యాసంలా కాకుండా ప్రతి ఒక్కరి గుండెను తాకిందని, రాష్ట్ర ప్రజల సాధకబాధకాలను వివరిస్తూ భవిష్యత్తుపై ఆమె చూపిన స్పష్టమైన విజన్ పట్ల తెలంగాణ సమాజం మొత్తం అభినందనలు కురిపిస్తోందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి, కవిత నాయకత్వంలో ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని పాండురంగా రెడ్డి స్పష్టం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం



**వర్ధన్నపేట,ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నూతన వధూవరులను కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు.వరంగల్ ఉర్సు గుట్ట నాని గార్డెన్స్ లో జరిగిన రిటైర్డ్ తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ - సరస్వతి దంపతుల కుమారుడు వంశీ కృష్ణ- నవ్య వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బాల్నే శరత్, బేతి అశోక్, గాడిపల్లి హరిబాబు, కుసుమ శ్యామ్, లక్మి నారాయణ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే లో సరికొత్త చరిత్ర సృష్టించిన డిండి విద్యార్థులు







**దేవరకొండ ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

కరాటే మార్షల్ ఆర్ట్స్ రంగంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోట లో .జి కె మాస్టర్ షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ నుంచి నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రము విద్యార్థులు అతి పెద్ద కరాటే ప్రదర్శన కరాటే విభాగం లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ స్థాయిలో ఈ నెల 26 వ తేది న గచ్చిబౌలి స్టేడియం వేదిక పై 45 ఐదు నిమిషాల పాటు నిరంతర శ్రమ చేసి గిన్నిస్ రికార్డు కెక్కారు ఈ చరిత్రాత్మక ప్రదర్శన లో డిండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల కిచెందిన విద్యార్థులు పి.వైశాలి జి.అక్షిత గత 3మూడు నెలలుగా శ్రమ చేస్తూ నిన్న జరిగిన వరల్డ్ గిన్నిస్ రికార్డు లో చరిత్ర సృష్టించారు .కరాటే మాస్టర్ లక్పతి మాట్లాడుతూవిద్యార్థులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని మా విద్యార్థులు ఈ వరల్డ్ గిన్నిస్ రికార్డు పోటీలో పాల్గొనడం గర్వకారణం అనితెలిపారు. ఈ వరల్డ్ గిన్నిస్ రికార్డు కార్యక్రమంలో 6 ఏళ్ల చినరుల నుండి 60 ఏళ్ల వృదుల వరకు సుమారు 4000వేల మంది పాల్గొన్నారు .ఈ మెగా ఈవెంట్ లో తమ ప్రత్యేకత చాటుకునేందుకు విద్యార్థులు సిద్ధమయ్యారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలోపాల్గొన్న వారికి రికార్డును ధ్రువీకరించి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు.

## ఘనంగా శ్రీ వాసవి జయంతి వేడుకలు





**మర్రిగూడ, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వైశాఖ శుద్ధ దశమి, ఉత్తరా నక్షత్రం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వసంతకాలంలో సర్వత్రా ఆనందాలు నెలకొన్న వేళ, అమ్మవారి జన్మదినోత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతం, గణపతి పూజ, అమ్మవారి మూలావిరాట్ అభిషేకం, నగరేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు, ఉయ్యాల సేవ, పల్లకి సేవలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిపారు. వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరుగు నాగరాజు గుప్త మాట్లాడుతూ, "శ్రీ వాసవి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం ఆనందదాయకం. ఇది ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి ప్రతీక" అని అన్నారు.

## వాసవీమాత జయంతి వేడుకలు

**-పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు.**



**దేవరకొండ ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

కొండమల్లేపల్లి, ఆర్యవైశ్యుల ఇలవేల్పు ఐన వాసవీమాత జయంతి వేడుకలను ఆదివారం పట్టణ, మండల, యువజన, వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఔ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేంధర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, తేరటిపల్లి విఠల్, మిర్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళకళలాడిన తెలంగాణ ప్రజాకళా వేదిక




**హైదరాబాద్,ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా, రవీంద్ర భారతి ప్రజాకళా వేదిక కళాత్మక వైభవంతో కళకళలాడింది. ప్రఖ్యాత మ్యాజిషియన్ ఆంజనేయులు తన అద్భుతమైన మాయా జాలంతో చిన్నారుల నుండి పెద్దల వరకు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. శ్రీనివాస్ తన వినోద భరితమైన మిమిక్రీ, వెంట్రిలాక్విజం, కామెడీతో నవ్వుల వర్షం కురిపించి, సభలో ఆనందోత్సాహాలను నింపారు. మాటలేమీ లేకుండా భావ ప్రకటనతో హృదయాలను తాకిన గజవెల్లి పరమేశ్వర్ బృందం తమ మైమ్ ప్రదర్శన ద్వారా దైనందిన జీవితంలోని సున్నితమైన అంశాలను అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రతిభావంతులైన కళాకారులను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి ఐఏఎస్ సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు తెలంగాణ సాంస్కృతిక సారథి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సాంస్కృతిక శాఖ సలహాదారులు దినకర్, పల్లె నర్సింహ హాజరై కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. ఈ సాయంకాలాన్ని సాఫీగా ముందుకు నడిపిస్తూ వ్యాఖ్యాతగా విద్యానందచారి తన శైలి, చాతుర్యంతో కార్యక్రమాన్ని అద్భుతంగా సమన్వయం చేశారు.

## వైభవంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ఇబ్రహింపట్నం, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఇబ్రహింపట్నం, యాచారం, మంచాల మండల పరిధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించబడ్డాయి.యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామ దేవాలయంలో అమ్మవారి జయంతి సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అమ్మవారి జయంతి సందర్భంగా భక్తుల గళాలాపన, పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వాతావరణం ప్రాంతమంతా భక్తి భావంతో మార్మోగింది.

## సర్పంచ్‌పై దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- చందు నాయక్**



**షాద్‌నగర్, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

"రోబోలు వచ్చిన యుగంలో కూడా కులం పేరుతో దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చ" అని ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎల్కగూడెం సర్పంచ్ బందెయ్యపై జరిగిన హత్యాయత్నాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. "సర్పంచ్‌లకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? బందెయ్యకు పూర్తి అండగా నిలుస్తాం" అని స్పష్టం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి ఎంపీ



**మందమర్రి ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

మందమర్రి మండలంలోని గద్దెరాగడి లోగల అమ్మ గార్డెన్లో ఆదివారం నిర్వహించిన మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ - సుమతి ల కుమార్తె మానస్విని - ఆదిత్య మణికంఠ రావ్ ల వివాహ వేడుకలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలకు తహశీల్దార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డ వంశీకృష్ణ మాట్లాడుతూ, వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధం అని, వధూవరులు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## దేవరకొండ లో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



**దేవరకొండ ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండపట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు వైభవంగా జరిగాయి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

## మానవత్వం చాటుకున్న గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సీఐ. బి. సత్యనారాయణ



**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కందుకూరు మండలం మీర్ఖాన్పేట్ గ్రామ సమీపంలోని కంకర మిషన్ దగ్గర బైక్ పై ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఢీ వైడర్ ని ఢీకొని స్పృహ కోల్పోయాడు. తలకు తీవ్ర గాయం జరిగింది. వాహనాదారుల సమాచారంతో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ బి. సత్యనారాయణ హుటా హుటిన ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని తన వాహనంలో తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో అంబులెన్స్ రావడంతోనంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ విప్‌కు ఆర్యవైశ్య సంఘం కృతజ్ఞతలు



**ఎలిగేడు, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం శివపల్లి నివాసంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు యెల్లెంకి రాజేశం మాట్లాడుతూ, "వైశ్యుల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. అమ్మవారి జయంతి రాష్ట్ర పండుగగా జరగడం గర్వకారణం" అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాతకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు, కోశాధికారి కేశెట్టి నాగభూషణం, మాజీ డైరెక్టర్లు తాటిపల్లి రమేష్ బాబు, కేశెట్టి విద్యాసాగర్, కేశెట్టి రాఘవేంద్ర, నాయకులు మల్యాల రమణయ్య, కేశెట్టి కాశినాథం, లక్ష్మణ్ కుమార్, పాత మారుతి, మల్యాల వెంకటేశం, వేణుగోపాల్, పాత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**ఎలిగేడు, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదం వితరణ జరిగింది. కార్యక్రమంలో సంఘం నాయకులు యెల్లెంకి రాజేశం, తాటిపల్లి సతీష్ బాబు, రమేష్ బాబు, కేశెట్టి కాశినాథం, విద్యాసాగర్, నాగభూషణం, లక్ష్మణ్ కుమార్, రవి, మల్యాల రమణయ్య, వెంకటేశం, వేణుగోపాల్, పాత మారుతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం



ప్రసంగిస్తున్న శ్రీశ్రీశ్రీ విష్ణు సేవానందగిరి స్వామీజీ



పాల్గొన్న హిందూ బంధువులు



ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

**ఎలిగేడు, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన హిందూ సమ్మేళనం ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ విష్ణుసేవానందగిరి స్వామిజీ మాట్లాడుతూ, "సనాతన హిందూ ధర్మరక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలి. హిందుత్వం మానవాళి హితం కోరే ధర్మం. కులాలవారీగా విభజించడం హేయం. దేవాలయాలను శక్తివంతం చేసి కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న చిన్నారులు

విభాగ్ సంపర్క్ కుమ్మరి కుంట సుధాకర్ హిందువుల సంఘటిత అవసరాన్ని వివరించగా, విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృశక్తి సంయోజక ఠాగూర్ తారాబాయి కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ పర్యావరణ పరిరక్షణతో సనాతన ధర్మాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ధూళికట్ట గాయత్రి పాఠశాల విద్యార్థులు చేసిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు, నృత్యాలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో హిందూ సమ్మేళనం అధ్యక్షుడు కరివేద రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు భూసారపు నరసయ్య, కోశాధికారి బూర్ల జనార్ధన్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు



**ఆమనగల్లు, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వాసవీ మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని శోభాయామానంగా అలంకరించారు. ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. అనంతరం వాసవీ మాత మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలచే ఉయ్యాల కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బికుమాండ్ల నర్సింహ, పాపిశెట్టి కళ్యాణి అరవింద్, జగన్ మోహన్, స్రవంతి సురేష్ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ రాములుకు పితృ వియోగం



**ఆమనగల్లు, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మండలం శంకరకొండ తండా సర్పంచ్ మండ్లి రాములు తండ్రి అంజయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ రాములు ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు కాలే మల్లయ్య, అంబర్ సింగ్, విజయ్ నాయక్, విజయ్ రాథోడ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వగ్గు మహేష్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, దేవరశెట్టి మహేష్, రహీం, నవీన్ నాయక్, మెకానిక్ బాబా, కుమార్ గౌడ్, షబ్బు, రాఘవేందర్, డీలర్ కృష్ణ మరియు గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల సంక్షేమంపై ప్రజా ప్రభుత్వం దృష్టి

-టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్

**ఆమనగల్లు, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపోలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీలకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ, వైస్ చైర్మన్



గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా లతో కలిసి శ్రీనివాస్ గౌడ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ఏమాత్రం పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం మూడు రోజుల్లో చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, వార్డు సభ్యులు నూర్జహాన్ జహంగీర్ బాబా, భాను కిరణ్, చేగురి మమత మహేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఇమ్రాన్ బాబా, మండల అధ్యక్షులు బోస్ రవి, నాయకులు యాదయ్య గౌడ్, చందోజి, లక్పతి నాయక్, హీరాసింగ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ప్రవీణ్ గౌడ్, కృష్ణ నాయక్, భరత్ యాదవ్, రమేష్ నాయక్, సక్రు, రాజు, చందు, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి కూన గోవర్ధన్ ప్రత్యేక పూజలు

**జగిత్యాల, ఏప్రిల్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన దుబ్బ మీది పెద్దమ్మతల్లి జాతర మహోత్సవ ఊరేగింపు కార్యక్రమంలో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి అందే



మారుతి బాపూజీ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లూరు సాగర్, సేవాదళ్ అధ్యక్షుడు సొల్లు ముత్యం మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, కళ్లెం శ్రీను, సమీర్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

